క్లుప్తంగా

క్రమశిక్షణతో చదవాలి

పొన్నలూరు: మండలంలోని కె.అగ్రహారం ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి ప్రాథమిక దశ నుంచే క్రమశిక్షణ కలిగి విద్యనభ్యసించాలన్నారు. పట్టుదలే ప్రతి వ్యక్తి విజయానికి సోపానమన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. కార్యక్రమంలో ఎంఈఓ రవిచంద్రబాబు, సర్పంచ్ ఎస్కే చిన్న మస్తాన్, జేసీఎస్ మండల కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి, హెచ్ఎం వీరనారాయణమ్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతులకు సబ్సిడీపై యంత్ర పరికరాలు

పీసీపల్లి: వైఎస్సార్ యంత్ర సేవా పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయశాఖ ఏడీ ఈవీ రమణ సూచించారు. మంగళవారం మురుగమ్మి రైతు భరోసా కేంద్రంలో వైఎస్సార్ యంత్ర సేవా పథకం కింద మంజూరైన సుమారు రూ.4.56లక్షల విలువైన పరికరాలు, ట్రాక్టర్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఓ జి.వెంకటస్వామి, పీడీసీసీ బ్యాంకు మేనేజర్, గ్రూపు సభ్యులు వీఏఏ సాయిప్రియ, సర్పంచ్ పరిమి వెంకట్రావ్, శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

అశోక్‌బాబును కలిసిన రేగలగడ్డ వాసులు



అశోక్‌బాబును కలిసిన పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు

మర్రిపూడి: మండలంలోని రేగలగడ్డ గ్రామానికి చెందిన పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ సీపీ మండల నాయకులు బోగసముద్రం విజయ భాస్కర్‌రెడ్డి, ఎం.శివారెడ్డి ఆధ్వర్యంలో వరికూటి అశోక్‌బాబును మంగళవారం కొండపిలో మర్యాదపూర్వకంగా కలిశారు. పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ముత్తుముల శివారెడ్డి, ముత్తుముల నారాయణరెడ్డి, రావులపల్లి నర్సింహారావు, చిట్టి జనార్దన్‌రావు, కారంపూడి చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ గురిజాల నర్సింహారావు, గురిజాల బుజ్జి, గురిజాల జేమ్స్, గురిజాల ప్రసాదు, మాచపాగు రవి, గురిజాల రవి, గురిజాల దావీదు, గురిజాల ఏలియా తదితరులు ఉన్నారు.

మహిళలు ఆర్థిక శక్తిగా ఎదగాలి

- ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యుడు బుర్రా
- సంక్షేమం–అభివృద్ధి రెండుకళ్లుగా జనరంజక పాలన
- రానున్న ఎన్నికలతో టీడీపీ కనుమరుగు ఖాయం



పామూరులో ఆసరా చెక్కును పంపిణీచేస్తున్న ఎమ్మెల్యే బుర్రా



సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే బుర్రా, డ్వాక్రా మహిళలు

పామూరు: ప్రతి మహిళ ఆర్థిక శక్తిగా ఎదగాలనే లక్ష్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యుడు బుర్రా మధుసూదన్‌యాదవ్ పేర్కొన్నారు. స్థానిక అనిల్ గార్డెన్స్‌లో మంగళవారం పొదుపు మహిళలకు వైఎస్సార్ ఆసరా 3వ విడత చెక్కుల పంపిణీ కార్యక్రమం ఎంపీడీఓ ఊట్ల శ్రీనివాసులు, ఏపీఎం రజనీకుమారి అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే బుర్రా మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు జగనన్న ఇచ్చిన హామీ మేరకు పొదుపు గ్రూపులకు రుణమాఫీ చేస్తున్నారని, అందులో భాగంగా పామూరు మండలంలో మూడోసారి 955 గ్రూపులకు రూ..7.19 కోట్ల నిధులు విడుదల చేశారని పేర్కొన్నారు. పేదలకు సొంతింటి కలను సాకారం చేసేందుకు కనిగిరి నియోజకవర్గంలో 20 వేల మందికి పైగా మహిళలకు నివేశన స్థలాలు, ఇళ్లు మంజూరు చేసిన విషయాన్ని గుర్తు చేశారు.

టీడీపీ కనుమరుగవడం ఖాయం

రానున్న సార్వత్రిక ఎన్నికలే టీడీపీకి చివరివని ఎమ్మెల్యే పేర్కొన్నారు. దోచుకోవడం, దాచుకోవడం, పంచుకోవడమే ధ్యేయంగా నాటి టీడీపీ ప్రభుత్వం వ్యవహరించిందని, నల్లధనాన్ని తెల్లధనంగా మార్చుకునేందుకే పలు పథకాలు అమలు చేశారని ఆరోపించారు. పొదుపు గ్రూపులకు చెక్కులు పంపిణీ చేసిన అనంతరం సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ గంగసాని లక్ష్మి, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రషీద్, ఏసురత్నం, కోఆప్షన్ నాయబ్‌రసూల్, కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ పువ్వాడి వెంకట సుజాత, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, యాదాల వెంకట సాయికిరణ్, పార్టీ పట్టణ అధ్యక్షుడు చాంద్‌బాషా, కందుల శ్రీనివాసరెడ్డి, ఏసీ కత్తి కల్యాణ్, ఏపీయం రజనీకుమారి, బీబీజాన్, చల్లా సుబ్బారావు, గట్లా విజయబాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహిళల పక్షపాతి సీఎం వైఎస్ జగన్

సీఎస్‌పురం(పీసీపల్లి): ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మహిళల పక్షపాతిగా నిలిచారని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ పేర్కొన్నారు. స్థానిక ఆర్ఎమ్ఎస్ కళ్యాణ మండపంలో మంగళవారం పొదుపు గ్రూపులకు వైఎస్సార్ ఆసరా మూడో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహిళలను ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేయాలనే సంకల్పంతో ప్రతీ సంక్షేమ పథకంలో మహిళలకే ప్రాధాన్యత ఇచ్చినట్లు పేర్కొన్నారు. వైఎస్సార్ ఆసరా కింద సీఎస్‌పురం మండలంలోని పొదుపు గ్రూపుల మహిళలకు మూడు విడతల్లో రూ 16.92 కోట్ల నగదును అందించినట్లు తెలిపారు. మహిళలను చంద్రబాబు మోసం చేయగా.. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందలం ఎక్కించారని చెప్పారు. పార్టీలకు అతీతంగా 2 వేల మంది మహిళలకు పట్టాలు ఇచ్చేందుకు సీఎస్‌పురంలో భూమిని అభివృద్ధి చేస్తే టీడీపీ నాయకులు కోర్టుకు వెళ్లి అడ్డుకున్నారన్నారు. దేవుడు ధర్మం పక్షాన ఉంటాడని, త్వరలో కోర్టు తీర్పు పేదలకు అనుకూలంగా వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన జగనన్నను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. అనంతరం సీఎం వైఎస్ జగన్ చిత్రపటానికి మహిళలతో కలిసి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్రా, పార్టీ నాయకులను మహిళలు సన్మానించారు. ఏపీఎం గంటా విద్యాసాగర్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు, జెడ్పీటీసీ మేకల శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, ఎంపీడీఓ ఈశ్వరమ్మ, మండల కోఆప్షన్ పఠాన్ మాబు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య, జిల్లా సంయుక్త కార్యదర్శి పాలకొల్లు వెంకటేశ్వరరెడ్డి, మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్ బుజ్జి, యూత్ అధ్యక్షుడు ఆటేలయ్య, దుగ్గిరెడ్డి జయరెడ్డి, సచివాలయ కన్వీనర్ల మండల అధ్యక్షుడు బైరెడ్డి తిరుపతిరెడ్డి, వైఎస్సార్ టీయూసీ జిల్లా అధ్యక్షుడు మేకల బాలు, సింగిల్‌విండో అధ్యక్షుడు పెరుగు సుబ్బరామయ్య, డైరెక్టర్ వాడా లక్ష్మీరెడ్డి, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు సీహెచ్ రాధాకృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి బొట్ల చిరంజీవి, షీప్ సొసైటీ జిల్లా మాజీ అధ్యక్షుడు చల్లా రాఘవులు, వైఎస్సార్ కేపీ ఏరియా కోఆర్డినేటర్ కత్తి కళ్యాణ్ పాల్గొన్నారు.

‘మా నమ్మకం నువ్వే జగన్’ను విజయవంతం చేయాలి



పార్టీ నేతలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుర్రా

సీఎస్‌పురం(పీసీపల్లి): మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైఎస్సార్ సీపీ శ్రేణులకు ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ పిలుపునిచ్చారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మంగళవారం పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే సమావేశమయ్యారు. ఈ నెల 7 నుంచి 15వ తేదీ వరకు నిర్వహించనున్న మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమానికి సంబంధించిన కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల లబ్ధిని వివరించాలని సూచించారు. సంక్షేమ పథకాలపై ప్రజల అభిప్రాయాలు తెలుసుకోవాలని చెప్పారు. టీడీపీ పాలనను వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో కలిగిన మేలును పోలుస్తూ ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు, జెడ్పీటీసీ మేకల శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యుడు పఠాన్‌మహబు, సచివాలయాల మండల కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య, పాలకొల్లు వెంకటేశ్వరరెడ్డి, దుగ్గిరెడ్డి జయరెడ్డి, షేక్ బుజ్జి, మేకల బాలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మహిళల పక్షపాతి సీఎం జగన్

- కొండపిలో వైఎస్సార్ ఆసరా చెక్కులు పంపిణీ చేసిన వరికూటి



మహిళలకు చెక్కు పంపిణీ చేస్తున్న వరికూటి అశోక్‌బాబు

కొండపి: మహిళల ఆర్థికాభివృద్ధే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో మంగళవారం వైఎస్సార్ కేపీ ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలకు వైఎస్సార్ ఆసరా మూడో విడత చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొండపి నియోజకవర్గంలో 6,044 ఎస్‌హెచ్‌జీ గ్రూపులకు మూడో విడత కింద రూ.50 కోట్లకు పైగా నిధులు విడుదలయ్యాయని పేర్కొన్నారు. కొండపి మండలంలో 888 గ్రూపులకు 6.94కోట్లు, మర్రిపూడి మండలంలో 663 గ్రూపులకు రూ.5.56 కోట్లు, పొన్నలూరు మండలంలోని 832 గ్రూపులకు7.40 కోట్లు అందించినట్లు వివరించారు. ఇప్పటికే సింగరాయకొండ, జరుగుమల్లి, టంగుటూరు మండలాల్లో ఆసరా చెక్కులు పంపిణి చేశామన్నారు.

గత చంద్రబాబు పాలనలో జన్మభూమి కమిటీ పేరుతో పేదలను దోపిడీ చేసి పచ్చ చొక్కాలకే లబ్ధి చేకూర్చారన్నారు. చంద్రబాబు పాలనలో మోసాన్ని ప్రజలు ఒకసారి గుర్తు చేసుకోవాలని కోరారు. పసుపు కుంకుమ పేరుతో డ్వాక్రా మహిళలను చంద్రబాబు నిండా ముంచారన్నారు. అనంతరం సీఎం వైఎస్ జగన్ చిత్రపటానికి మహిళలు క్షీరాభిషేకం చేశారు. థ్యాంక్యూ సీఎం సార్ అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ జేజేలు పలికారు. ఈ సందర్భంగా సంవత్సరం క్రితం కొండపిలో పిడుగుపాటుకు గురై మృతి చెందిన నేపాల్ వాలా కుంభరాజ్ కుటుంబానికి ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.5 లక్షల చెక్కును అశోక్‌బాబు చేతులమీదుగా అందించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గోగినేని వెంకటేశ్వరరావు, పల్నాటి వెంకటేశ్వరరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు బెజవాడ వెంకటేశ్వర్లు, ఎంపీపీ మాధవ, మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీలు వేముల వెంకటప్రసాద్, రావులపల్లి కోటరాజు, సచివాలయ కన్వీనర్ గొట్టిపాటి మురళి, బోగసముద్రం విజయభాస్కర్‌రెడ్డి, సర్పంచ్‌లు భువనగిరి సత్యన్నారాయణ, ఎస్కే వన్నూరు, ఎంపీటీసీలు, వెలుగు ఏసీ రాంబాబు, ఏపీఎంలు కె.రాజ్యలక్ష్మి, టి.బాబూరావు, పి.సురేష్, సీపీలు, యానిమేటర్లు, మూడు మండలాల నుంచి 4 వేల మందికి పైగా డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే జగనన్న లక్ష్యం

- ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్



సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్

కనిగిరి రూరల్: అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు బుర్రా మధుసూదన్‌యాదవ్ పేర్కొన్నారు. మండలంలోని బల్లిపల్లి సచివాలయ పరిధిలోని జగనన్న కాలనీ, బీసీ పురం కాలనీల్లో మంగళవారం రాత్రి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కరోనా కష్టకాలంలో సైతం సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌దేనన్నారు. పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నట్లు చెప్పారు. టీడీపీ పాలనలో పచ్చ చొక్కాలకే సంక్షేమ పథకాలు అందేవని, కానీ నేడు ఆ పరిస్థితి లేదన్నారు. తొలుత సర్పంచ్ ధనలక్ష్మి, పార్టీ నేతలు కె.మోహన్‌రావు, గజ్జల కోటిరెడ్డి, వాకుమళ్ల సుధాకర్, దేవసాయం, స్థానిక నాయకులు ఎమ్మెల్యే బుర్రాకు స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు సంగు సుబ్బారెడ్డి, కన్వీనర్ అట్లా రామచంద్రారెడ్డి, జి.రామ సుబ్బారెడ్డి, మాజీ ఎంపీటీసీ బాలకొండారెడ్డి, పార్టీ నేతలు పిల్లి లక్ష్మీనారాయణరెడ్డి, కాకర్ల మాధవ, పాలకొల్లు నాగిరెడ్డి, గోపాల్‌రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి, మాజీ సర్పంచ్ మల్లె యాకోబు, పార్టీ మండల యూత్ అధ్యక్షుడు మాలీ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సచివాలయం ప్రారంభం



సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బుర్రా

పామూరు: మండలంలోని వగ్గంపల్లె గ్రామంలో రు.40 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయాన్ని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సచివాలయం, వలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేడు లబ్ధిదారుల ఇంటివద్దకే అందుతున్నాయన్నారు. సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, స్థానిక ప్రజాప్రతినిదులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వానికి మంచిపేరు తేవాలని సూచించారు. ముందుగా స్థానిక నాయకులు, సచివాలయ సిబ్బంది ఎమ్మెల్యేకు స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ గంగసాని లక్ష్మి, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఏసురత్నం, కల్లూరి రామిరెడ్డి, పువ్వాడి వెంకట సుజాత, పువ్వాడి రాంబాబు, ఖాదర్‌బాషా, ఎంపీటీసీ రెక్కల అనితారెడ్డి, సర్పంచ్ దేవనబోయిన సుబ్బయ్య, ఎలికా అచ్చయ్య, పిచ్చయ్యయాదవ్, బైరెడ్డి సుధాకర్ రెడ్డి, మడతల వెంకటేశ్వరరెడ్డి, జి.వెంకటరెడ్డి, పుట్లూరి రవీంద్ర, బి.శంకర్‌రెడ్డి, డి.నాగార్జున, ఎం.గురవయ్య, చెనికల శ్రీను పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రత అందరి బాధ్యత



ఇంతియాజ్‌ను పరామర్శిస్తున్న మున్సిపల్ చైర్మన్ గఫార్

కనిగిరి రూరల్: పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్ అన్నారు. మంగళవారం కనిగిరి పదో వార్డులో కౌన్సిలర్ దాసరి మురళితో కలిసి మున్సిపల్ చైర్మన్ పర్యటించారు. స్థానికుల విజ్ఞప్తి మేరకు డ్రైనేజీ శుభ్రం చేయించారు. అలాగే పలువురు లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో శానిటరీ సెక్రటరీ నాగలక్ష్మీ, కన్వీనర్ ఎస్ఎస్ రసూల్, మన్సూర్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఇంతియాజ్‌కు పరామర్శ

పీసీపల్లి మండలం మురుగమ్మి సచివాలయంలో పనిచేస్తున్న యానిమల్ హస్బెండరీ అసిస్టెంట్, కనిగిరి వాసి ఎస్కే ఇంతియాజ్‌ను మున్సిపల్ చైర్మన్ పరామర్శించారు. ఇటీవల గేదెకు వైద్యం చేస్తుండగా కొమ్ము గొంతులో దిగి తీవ్రంగా గాయపడిన ఇంతియాజ్ హైదరాబాద్‌లో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. కౌన్సిలర్లు దాసరి మురళీ, సయ్యద్ రిజ్వానా ఖాలక్, పసుపులేటి అరుణోదర్ తదితరులు ఉన్నారు.